రైతే దేశానికి బలం
వ్యవసాయమే ప్రోత్సాహకి బానిసీ

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంచిక : 01
• సంపుటి : 01
• తేదీ: : 30-08-2026
శనివారం
• పేజీలు : 06

# ఆదిత్య

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సమాచారం | పంటల సమాచారం | వాతావరణ సమాచారం | ధరలు సమాచారం | పశుసంవర్ధక సమాచారం | మార్కెట్ ధరలు

Published From: Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us:

T MEDIA

## చిన్ననీటి వనరులపై ఎల్ నినో ఎఫెక్ట్

ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని చిన్ననీటి పనరులపై తీవ్రంగా ఉంది. జులై, ఆగస్టులో ఎగువ ప్రాంతాల్లో కురిసిన పర్షాలతో ప్రాజెక్టులు, జలాశయాల్లోకి కొంత మేర నీరు చేరినప్పటికీ, చెరువుల్లో మాత్రం నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. తెలంగాణలోని మొత్తం చెరువుల్లో ప్రసత్తం నీటి నిల్వలు 36 శాతంలోపే ఉన్నాయి.

**చెరువులపై తీవ్ర ప్రభావం :** వెరువలలో పవుర వరితోన్వాం, బలావత్తలలసే బబులచే ఉంది. వాపుతంలో నవుల్ళాయి, పలనేప వవసుర్డిు వవ పదలాల్లో వేరిత్తర పప్రవలిలయ వీటిల్లటే నీటలు పరు లం వరకు వభరలిలోంచే భ పర్ధంలలోరీ పలోదేప వరిర్ధంరం, బంధ బలలర భ్రై పెర నంపారం వరతలల బంబుగరర మన్నాయి. వల్లో పరిలి వల్లో పెద వ నల్వలనవపటు వరిష్టింటు.

**వేల చెరువుల్లో నీరే లేదు :**

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 21,500 చెరువుల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 253.8 టీఎంసీలు ఉంది. ప్రసుత్తం వాటలో కేవలం 90.55 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులోఉంది. మొత్తం సామర్థ్యంలో 35.7 శాతం నీటి నిల్వలు మాత్రమే ఉస్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. చెరువులు వారీగా పరిశీలిస్తే ఆందోళనకర పరిస్థితులు కనివిస్తున్నాయి.



- మొత్తం 21,500 చెరువుల్లో కేవలం 790 చెరువుల్లో మాత్రమే 75 నుండి 100 శాతం వరకు నీటి నిల్వలు ఉన్నాయి.
- మరో 3,051 చెరువుల్లో 50 నుండి 75 శాతం వరకు నీరు ఉంది.
- 4,561 చెరువుల్లో 25 నుండి 50 శాతం వరకు మాత్రమే నిల్వలు ఉన్నాయి.
- 7,302 చెరువుల్లో 25 శాతంలోపే నీరు ఉంది.
- 5,796 చెరువుల్లోకి ప్రవాహాలు రాకపోవడంతో అసలు నీటి నిల్వలే లేవు.

## పంటలపై మిడతల దాడిని ఇలా అడ్డుకోండి

పచ్చని పంటలపై వేల సంఖ్యలో విరుచుకుపడే మిడతల దండు రైతులకు తీరని నష్టాన్ని మిగులుస్తుంది. నిమిషాల వ్యవధిలోనే ఎకరాల కొద్ది పంటను ఆరగించి సర్వనాశనం చేస్తే ఈ మిడతలు, కొన్నిసార్లు గ్రామాలు, నగరాల్లోని ఇళ్లలోకి కూడా చొరబడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తాయి. పొలాల్లో వీటిని అదుపు చేయడం, ఇళ్లలోకి రాకుండా అడ్డుకోవడం ఎలాగో అర్థం కాక చాలామంది ఇబ్బంది పడుతుంటారు. పంటలన్నీ రక్షించుకోవడంతో పాటు ఇంటి నుండి మిడతలను ఎలా తరమికొట్టాలననేది అందరూ తెలుసుకోవడం ముఖ్యం.

మిడతలు సాధారణంగా సాయంత్రం వేళల్లో పంటలపై వాలి, రాత్రంతా అక్కడే ఉండి సూర్యోదయం తర్వాత వేరే ప్రాంతాలకు ఎగిరిపోతాయి. వీటిని పొలం నుండి పారదోలేందుకు కొన్ని సంప్రదాయ పద్ధతులు బాగా పనిచేస్తాయి.

### పొలాల నుండి మిడతలను తరిమే మార్గాలు

**పెద్ద శబ్దాలు చేయడం:**
మిడతలు పెద్ద శబ్దాలకు భయపడతాయి. పొలాల వద్ద డ్రమ్ములు, పళ్లాలు, డబ్బాలు వాయించడం లేదా లౌడ్ స్పీకర్లు, డీజే సౌండ్స్ పెట్టడం ద్వారా అవి పంటలపై వాలకుండా పారిపోతాయి.

**పొగ పెట్టడం:**
పొలం సరిహద్దుల్లో ఎండుగడ్డి, పిడకలతో పొగ వేయడం ద్వారా వచ్చే ఘాటైన పొగకు మిడతల దండు పొలంలోకి రాకుండా దారి మళ్ళుతుంది.



## చేపలు కాదు.. ప్లాస్టిక్ తింటున్నాం!

విశాఖ తీరంలో పట్టిన కొన్ని చేపల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు ఉన్నట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిశోధనలో వెల్లడైంది. ఇవి ప్రస్తుతం ప్రమాదకర స్థాయిలో లేనప్పటికీ.. చేపల జీర్ణాశయానికే పరిమితం కాకుండా మొప్పలు, కసజాలాల్లోనూ కనినించడం ఆందోళన కలిగిస్తోంది. సముద్ర కాలుష్యం ఏ స్థాయికి చేరిందో ఈ పరిశోధన సూచేస్తోందని నిపుణులు చెబుతున్నారు.



### నెత్తళ్లు, సావిడాయలపై పరిశోధన

ఆంధ్ర విశ్వవిద్యాలయం జనసంఖ్యా విభాగం ప్రొఫెసర్ మంజులత నేతృత్వంలో జి.చంద్రిక ఈ అధ్యయనం చేశారు. విశాఖ హార్బర్‌కు సముద్రం నుండి తీసుకొచ్చిన నెత్తళ్లు, సావిడాయ (ఇండియన్ ఫ్రిష్) చేపలను పరిశోధన కోసం ఎంపిక చేశారు. ఒక సీజన్‌లో వేర్వేరు రోజుల్లో లభించిన 120 నెత్తళ్లు, 20 సావిడాయలను పరిశీలించినట్లు పరిశోధకులు తెలిపారు.

### జీర్ణాశయంలోనే ఎక్కువ

పరిశోధనలో చేపల జీర్ణాశయంలో అత్యధికంగా ప్లాస్టిక్ కణాలు కనినించాయి. అనంతరం మొప్పలు, కణజాలాల్లోనూ వీటి ఆనవాళ్లు గుర్తించారు. సుమారు 0.5 మిల్లీమీటర్ నుండి 4.5 మిల్లీమీటర్ల పరిమాణంలో ఉన్న మైక్రోప్లాస్టిక్ కణాలను పరిశోధకులు గుర్తించినట్లు తెలపారు.

### ఫుడ్ చైన్ ద్వారా ప్రవేశం

నెత్తళ్లు సముద్రంలోని చిన్న జీవులను ఆహారంగా తీసుకుంటాయి. సహజ ఆహార పరిమాణంలో తేలియాడే ప్లాస్టిక్ కణాలను కూడా అవి పొరపాటున మింగే అవకాశం ఉంది. ఇలా సముద్ర ఆహార గొలుసు ద్వారా మైక్రోప్లాస్టిక్ చేపల శరీరంలోకి చేరుతున్నట్లు పరిశోధకులు వివరించారు.

**ప్లాస్టిక్ తగ్గిద్దాం – సముద్రాన్ని కాపాడుదాం – ఆరోగ్యాన్ని కాపాడుకుందాం**